# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

నెం .ఇ3/122(04)/2025-డిపిటిఓ(పల్నాడు) పల్నాడు/ నరసరావుపేట: తేది19.5.25

## టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, నర్సరావుపేట, వినుకొండ డిపో లలో గ్యారేజీమెకానికులకు మరియు ఆర్టిజన్లు కు సహాయకులుగా పని చేయుటకు 14 మంది ఐ.టి.ఐ అర్హత అనుభవం కలిగిన అభ్యర్ధులను మరియు లాగ్ షీట్ చలానా ఫీడింగ్ చేయుటకు ఒక వ్యక్తిని Un-skilled కేటగిరీ పంపిణీ చేయుటకు ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్ల నుండి పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము వారిచే టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

1) పని స్వభావము : నర్సరావుపేట, వినుకొండ డిపో గ్యారేజీ లలో మెకానికులకు మరియు ఆర్టిజనులకు సహాయకులుగా 14 మంది మరియు 1 వ్యక్తి లాగ్ షీట్ చలానా ఫీడింగ్ విధులు నిర్వహించుట.

2) పంపిణి చేయవలసిన అభ్యర్ధుల సంఖ్య : ఐ.టి.ఐ – 14 నాన్-ఐ.టి.ఐ-1

3) టెండరుదారుడు కోట్ చేయవలిసిన కనీస మొత్తము : Rs.2,63,896/- (7% ప్రాఫిట్ మార్జిన్ మరియు పి.యఫ్., ఇ.డి.యల్.యఫ్., ఇ.యస్.ఐ. లతో కలిపి)

4) E.M.D.అమౌంట్ : Rs.1,60,000/-

### టెండరు నియమ నిబంధనలు

1. ఈ కాంట్రాక్టు కాలవ్యవధి 2 సంవత్సరములు మాత్రమే. పనితనము సంతృప్తిగా ఉన్నయెడల కాలవ్యవధి ఒక సంవత్సరము వరకు పొడిగించుటకు అవకాశము కలదు.
2. ఈ కాంట్రాక్టు నిమిత్తము చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి.) రూ. -1,60,000/-
3. టెండర్ ఫారం కొరకు రూ.885/- చెల్లించి పల్నాడు జిల్లా అన్నీ డిపో మేనేజర్ వారి కార్యాలయములో ది.20.05.25 నుండి ది.02.06.25 వ తేది 17.00 గంటలు వరకు అన్నీ పనిదినములలో పొందవచ్చును, టెండర్ ఫారం లు పోస్ట్ లో పంపబడవు.
4. ధరావత్తు సొమ్ము ఎకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., పల్నాడు" వారి పేర మీద తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను పూర్తి చేసిన టెండర్ ఫారం కు జత పరచవలెను. ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి.) లేకుండా వేసిన టెండర్లు అంగీకరించబడవు.
5. పూర్తి చేసిన టెండర్ ఫారం ను ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ తో జతపరచి సీలు వేసిన కవరును ది.03.06.25 వ తేది మధ్యాహ్నము గం.14.00 లోపు జిల్లా ప్రజా రవాణా అధికారి, పల్నాడు, నరసరావుపేట వారి కార్యాలయము నందు ఉంచబడిన టెండర్ బాక్స్ లో వేయవలెను.
6. టెండరు దారుడు టెండర్లు తెరువబడు రోజున తప్పనిసరిగా పాల్గొనవలెను.

CONTD..2

7. ఏ.పి.యస్.ఆర్.టీ.సి. సెక్యూరిటీ వారి సమక్షములో ది.3.6.25 వ తేది మద్యాహ్నము 14.00 గంటలకు టెండరు బాక్స్ సీలువేయబడును మరియు అదే రోజు అనగా ది. మద్యాహ్నము 15.00 గంటలకు సీలు వేసిన టెండరు బాక్స్ ను టెండరు దారుల సమక్షములో టెండరు కమిటీ వారిచే తెరవబడి టెండరు కేటాయింపు జరుగును.
8. టెండరు ఫారం ఒకరి పేర మీద తీసుకొని మరొకరి పేర మీద టెండరు వేసిన యెడల దానిని తిరస్కరించబడును మరియు ఇ.యం.డి సొమ్ము ఫోరఫీట్ చేసి కార్పోరేషన్ కు జమ చేయబడును.
9. కాంట్రాక్టు దారుడు తన వద్ద పని చేయుచున్న పనివారల పూర్తి వివరములను తెలియజేస్తూ సంబంధిత పత్రమును డిపో మేనేజర్ వారికి పొందు పరచవలెను మరియు కాంట్రాక్టు దారుడు తన వద్ద పనిచేయు కార్మికులకు యూనిఫారం, ఐడెంటిటీ కార్డు సరఫరా చేయవలెను.
10. ఈ కాంట్రాక్టు పనులు నిర్వహణకు కాంట్రాక్టు దారుడు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, నరసరావుపేట వారి నుండి సంబంధిత అనుమతి పత్రము పొందిన తరువాతనే కాంట్రాక్టు పనులు నిర్వహించవలసి వుంటుంది.
11. ఈ కాంట్రాక్టుదారుడు తన దగ్గర పనిచేయు వ్యక్తులకు లేబర్ కమిషనరు వారు ఎప్పటికప్పుడు నిర్ణయించే కనీస వేతనము చెల్లించవలెను మరియు అందుకు అవసరమైన రిజిస్టర్ మెయింటనేన్స్ చేయవలెను. 18 సంవత్సరములు లోపు గాని, 58 సంవత్సరములు పై బడిన వారిని కాని పై పనులు నిర్వహణకు వినియోగించారాదు.
12. కాంట్రాక్టు పొందిన వ్యక్తి మరొక ఉప కాంట్రాక్టర్లకు ఈ కాంట్రాక్టు పనులు బదిలి చేయు అధికారము లేదు. ఇందుకు విరుద్ధముగా జరిగిన యెడల ఈ కాంట్రాక్టుకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును. కాంట్రాక్టుదారుడు మరణించిన యెడల ఆ కాంట్రాక్టు రద్దు అగును.
13. కాంట్రాక్టుదారుడు కాని అతని ఏజెంట్ కాని సంస్థ ఆస్తులకు నష్టము కలిగించిన యెడల ఆ నష్ట పరిహారమును ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే అతని నెలసరి రెమ్యునరేషన్ నుండి కాని అతని సెక్యూరిటీ డిపాజిట్ నుండి కాని రాబట్టుకొను అధికారము సంస్థకు కలదు.
14. టెండర్ నోటిఫికేషనుకు సంబంధించిన ఏవిధమైన సందేహములు వచ్చిన యెడల జిల్లా ప్రజా రవాణా అధికారి, పల్నాడు, నర్సరావుపేట వారి కార్యాలయము నందు సంప్రదించవచ్చును.
15. టెండరుదారుడు ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనరు గారి వద్ద తమ పేరు నమోదు చేయించుకొనవలెను మరియు కాంట్రాక్టుదారుడు నియమించిన ఒక్కొక్క పని వారి పేర్ల మీద ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబుషణ్ చెల్లించవలెను.
16. కాంట్రాక్టుదారుడు అతని లైసెన్సు రద్దు కోరినచో ఒక సంవత్సరము పాటు కాంట్రాక్టు కాలము గడచిన తరువాత మాత్రమే 3నెలల ముందస్తు నోటీసుతో అంగీకరించబడును. ఇందుకు విరుద్ధముగా జరిగిన యెడల అతని సెక్యూరిటీ డిపాజిట్ రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును.
17. కాంట్రాక్టు పనులు సక్రమము గా నిర్వహించని యెడల లేదా ఈ పనులు నిర్వహణ మీద ఫిర్యాదులు వచ్చిన ఎలాంటి నోటికు ఇవ్వకుండానే పెనాల్టీ విధించి ఆ పెనాల్టీ రుసుమును కాంట్రాక్టు దారుడు నుండి రాబట్టు అధికారము సంస్థకు కలదు.

18. టెండరు దారుడు కోరుచున్న రెమ్యునరేషన్ అంకెలలో మరియు అక్షరములలో స్పష్టముగా వ్రాయవలెను. దిద్దుడులు ఉన్న యెడల అతని సంతకము తో ధ్రువీకరించవలయును.
19. ఏ కారణము తెలుపకుండానే టండర్లు రద్దు చేయుటకు, అవసరమైన నేగోషియేషన్స్ జరుపుటకు టెండర్లు తిరస్కరించుటకు టెండరు కమిటి వారికి పూర్తి అధికారము కలదు.
20. టెండర్లు కేటాయింపులో టెండరు కమిటీ వారిదే తుది నిర్ణయము.
21. కాంట్రాక్టు లబ్ది దారు టెండర్లు కేటాయింపు అనంతరము ఒక నెల రెమ్యునరేషన్ కు సమానమైన మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన అనంతరము మాత్రమే కాంట్రాక్టు పనులు నిర్వహించవలసి ఉంటుంది. ఈ సెక్యూరిటీ డిపాజిట్ ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు. ఈ సెక్యూరిటీ డిపాజిట్ కాంట్రాక్టు కాలపరిమితి ఎలాంటి సమస్యలు లేకుండా సక్రమముగా ముగిసిన తరువాత మాత్రమే తిరిగి చెల్లించ బడును.
22. ఈ కాంట్రాక్టు పనులు నిర్వహణకు గాను అవసరమైన సామాగ్రిని లైసెన్సు దారుడే సమకూర్చుకొనవలెను. ఏ కారణము తెలుపకుండానే ఒక నెల అడ్వాన్సు నోటీసుతో కాంట్రాక్టు రద్దు పరచు అధికారము కార్పోరేషన్ కు కలదు.
23. కాంట్రాక్టు కాల పరిమితి 2 సం.॥ లు ముగిసిన అనంతరము కూడా ఈ పనులు నిర్వహణకు తిరిగి టెండర్లు కేటాయింపు జరిగి క్రొత్త కాంట్రాక్టు నియామకము జరిగే వరకు ప్రస్తుతము ఉన్న ఈ కాంట్రాక్టు దారుడే కాంట్రాక్టు పనులు నిర్వహించవలసి వుంటుంది. ఇందుకు విరుద్ధముగా జరిగిన యెడల అతని సెక్యూరిటీ డిపాజిట్ రద్దుచేసి సంస్థ ఫండ్స్ కు జమచేయబడును.
24. టెండర్ల కేటాయింపు అనంతరము టెండర్ లబ్దిదారుడు రూ.100/- నాన్-జుడిషియల్ స్టాంపు పేపర్ మీద అగ్రిమెంట్ ను జిల్లా ప్రజా రవాణా అధికారి వారికి సమర్పించవలెను.
25. టెండర్ల కేటాయింపు అనంతరము టెండర్ లబ్దిదారుడు టెండరు పనులు నిర్వహణకు తిరస్కరించిన యెడల లేదా టెండర్ పనుల కేటాయింపులో సంస్థ వారితో సహకరించని యెడల లేదా పనులు కేటాయింపు పత్రము కొరకు ఒక వారము రోజులు లోపు (టెండర్లు కేటాయింపు తేది నుండి) జిల్లా ప్రజా రవాణా అధికారి వారిని సంప్రదించని యెడల అతని ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి.) రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును.
26. ప్రస్తుతము ఉన్న నియమ నిబంధనల ప్రకారము కాంట్రాక్టు దారుని నెలసరి రెమ్యునరేషన్ నుండి ఇన్కంటాక్స్ రికవరీ చేయబడును.
27. టెండరు లబ్దిదారుడు ఈ టెండరు నోటిఫికేషన్ లో పొందు పరచిన పనులనే కాక కాలానుగుణంగా అవసరమైన పనులను కూడా డిపో అధికారుల సూచన మేరకు నిర్వహించవలెను.
28. ఈ లైసెన్స్ పనులు నిర్వహించుట గాను లైసెన్సుదారుడుగాని, అతని ఏజెంట్ గాని, ప్రతిరోజు 24 గంటలు అందుబాటులో ఉండవలయును. ఈ పనులు నిర్వహణను ఏ క్షణములోనైన తనిఖీ చేయు అధికారము గాని ఏ.పి.పి.టి.డి. (ఏ.పి.ఎస్.ఆర్.టీ.సి.) అధికారులకు కలదు.
29. కాంట్రాక్టుదారుడు గాని అతను నియమించుకొని పని చేయించుకొను వ్యక్తులు గాని ఏ.పి.పి.టి.డి. (ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.) నందు ఉద్యోగము కోరు హక్కు ఎట్టి పరిస్థితి లోను లేదు.

32. పనివారల అందరకు యక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చేయించవలసిన బాధ్యత కాంట్రాక్టుదారుడే వహించవలెను.

33. కాంట్రాక్టుదారుడు తనచే నియమింపబడిన పనివారలకు "వీక్లీ ఆఫ్" ఇవ్వవలెను."వీక్లీ ఆఫ్ కాంట్రాక్టుదారుడే భరించి", దానికి తగిన విదముగా ఏర్పాటు చేసుకొనవలెను.

34. టెండర్ కాలములో షెడ్యుల్స్ తగ్గినా యెడల తదనుగునముగా కాంట్రాక్టు వర్కర్సు ను కూడా తగ్గించి రెమ్యునరేషన్ తగ్గించి ఇవ్వబడును.

35. మెకానికల్ సూపర్ వైజర్ ఆదేశాలను తూ.చ. తప్పకుండ పాటించవలెను. దీనిపై ఫిర్యాదులు వచ్చిన యెడల పెనాల్టి విధించబడును.

36. ప్రతి నెల 5 వ తేది లోపు GST రిటర్న్స్ సమర్పించవలెను

37. ప్రతి సంవత్సరము IT రిటర్న్స్ సమర్పించవలెను లేని యెడల 5 % IT మినహాయించబడును.

38. టెండర్ నోటీసు చదివినట్లుగా క్రింది సంతకముల ద్వారా ధ్రువీకరించటమైనది.

M-Ma (signature)
జిల్లా ప్రజారవాణా అధికారి
పల్నాడు/ నరసరావుపేట

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. పల్నాడు జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు
2. అకౌంట్స్ ఆఫీసర్, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారికి
3. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, ఏ.పి.యస్.ఆర్.టీ.సి., గుంటూరు వారికి.
4. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. హెడ్ కానిస్టేబుల్, నరసరావుపేట వారు టెండరు బాక్సు సీలు వేసే సమయములో మరియు టెండరు బాక్సు ఓపెన్ చేయునప్పుడు మరియు టెండరు ప్రాసెస్ పూర్తి అయ్యేంత వరకు తప్పక హాజరు కావలెను.
5. నోటీసు బోర్డు (ఆఫీస్ మరియు గ్యారేజీ తగు సమాచార నిమిత్తం).
6. నర్సరావుపేట లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిత నోటీసు బోర్డు నందు ప్రదర్శన కొరకు.
7. ఏ.ఇ.(యం), నర్సరావుపేట.